
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 02 జూన్ 2025

# కూటమి ఏడాది పాలన ప్రచార ఆర్భాటమే..!

- ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం
- జూన్ 4న 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి
- ప్రజలను భాగస్వామ్యం చేసుకుని నిరసన ర్యాలీ
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్.. చంద్రబాబు
- కూటమి ప్రభుత్వ మోసాలపై గళమెత్తుదాం
- వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి పిలుపు
- 'వెన్నుపోటు దినం' పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ఆర్‌సీపీ నేతలు




అనంతపురం, జూన్ 1 (అనంత ప్రభ)
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. జూన్ 4వ తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం'కు సంబంధించి ఆదివారం నగరంలోని ఏ%-%7 కన్వెన్షన్‌లో ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నగర కమిటీలు, అనుబంధ సంఘాల్లోని నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు.. తొలి సంతకాలకు వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయ్యారని.. హామీలు ఇవ్వడం, కాలయాపన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారిందన్నారు. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారన్నారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారని, అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారన్నారు. వైసీపీ హయాంలో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించామన్నారు. 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబు.. సంపద సృష్టి జరిగితేనే ఇస్తామనే ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు.

## వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అరాచకాలు

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల కోసం ఆలోచించే పార్టీ వైఎస్ఆర్‌సీపీ అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కూటమి ఏడాది పాలన అరాచకాలతో నిండిపోయిందన్నారు. వ్యవస్థలను హస్తగతం చేసుకుని వైసీపీ శ్రేణులే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారి మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరితే.. ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి మద్యం దందా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే మద్యం మాఫియా కొనసాగుతోందని తెలిపారు. మద్యం షాపుల నుంచి ప్రతి నెలా ముడుపులు అందుతున్నాయని అన్నారు. కూటమి వైఫల్యాలు, దోపిడీని ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## సంక్షేమం ఎక్కడ? అభివృద్ధి జాడేది?

చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమం ఎక్కడుంది? అభివృద్ధి జాడేది? అని అనంత ప్రశ్నించారు. వైసీపీ హయాంలో అనంతపురంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పుడు ఉపాధి నిధులతో మినహా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులే ఇప్పుడు చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ప్రచారం తప్పితే అభివృద్ధి లేదన్నారు. మహానాడుకు జనాన్ని తరలించాలని అనంతపురంలో ఓ టీడీపీ నాయకుడు సచివాలయ ఉద్యోగిని ఎంతగా దుర్భాషలాడారో అందరూ విన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో పార్టీ కార్యక్రమాలకు ప్రజలను సమీకరించడానికి అధికారులను వాడుకుంటున్నారన్నారు.

## జూన్ 4న 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జూన్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని పాతూరులో ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నుంచి 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ ప్రారంభం అవుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గాంధీ విగ్రహం, పవర్ ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యం చేసి నిరసన కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలన్నారు.

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మాయమాటలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక దాటవేయడం చంద్రబాబుకే చెల్లని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేశారన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలపై గళమెత్తుదామని, జూన్ 4న వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాలు, చైతన్యానికి అనంతపురం మారుపేరు అని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం 'వెన్నుపోటు దినం' ర్యాలీకి సంబంధించి పోస్టర్లను ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు.

# రేషన్ పంపిణీపై నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం
## అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, జూన్ 1 (అనంత ప్రభ)
రేషన్ పంపిణీ పై ఒక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలో పాత విధానంలో రేషన్ పంపిణీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు ప్రారంభించారు. నగరంలోని 91, 96, 38 చౌక దుకాణాలలో సరుకుల పంపిణీని ప్రారంభించారు. వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి ఎమ్మెల్యే రేషన్ అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజలకు అందించే బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గత ఐదేళ్లలో ఇంటివద్దకే రేషన్ అంటూ 1600 కోట్ల దోపిడీకి తెర లేపారన్నారు. ఎక్కడా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. రేషన్ బియ్యం అందక ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, అందుకే పాత విధానాన్ని మళ్లీ తీసుకొచ్చామన్నారు. నెలలో 15 రోజులపాటు 2 పూటలా రేషన్ పంపిణీ ఉంటుందని, దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్దే రేషన్ ఇస్తారన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మళ్ళీ గాడిలో పెట్టేందుకు..ఇకపై రేషన్ దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు అందిసామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా రేషన్ సక్రమంగా అందించకపోతే చర్యలు తప్పవన్నారు. ఎవరైనా రేషన్ ఇవ్వకుండా పదేపదే తిప్పుకున్నా, తూకాల్లో మోసాలకు పాల్పడినా, రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే ప్రజలు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని, ఈ ప్రభుత్వంలో అక్రమాలకు, అవినీతికి తావులేదన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి నిత్యావసర సరుకులు యం.డి.యు. వాహనాల ద్వారా పంపిణీ నిలిపివేయబడిందన్నారు. జూన్ 1 నుంచి ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు కార్డుదారులకు నిత్యావసర సరుకులు చౌక ధరల దుకాణాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 65 సంవత్సరముల పైబడిన వృద్ధులకు మరియు వికలాంగులకు ప్రతినెల 1వ తేదినుండి 5వ తేదీ లోపల వారికి కేటాయించిన సరుకులు వారి ఇంటివద్దనే సరఫరా చేయాలన్నారు. ఎవరైనా కార్డుదారులకు నిత్యావసర సరుకులు తీసుకొనే సమయంలో వేలిముద్రలు పడకపోయినట్లు అయితే అటువంటి కార్డుదారులకు వి.ఆర్.ఓ. బయోమెట్రిక్ ద్వారా సరుకులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత సమయములో చౌక దుకాణ డీలర్లు ఉదయం 8.00 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కార్డుదారులకు అందుబాటులో ఉంది సరుకులు ఇవ్వాలన్నారు. జిల్లాలో 6,60,330 తెల్లకార్డులు ఉండగా, కుటుంబసభ్యుల సంఖ్య 20,11, 076 ఉండగా, 11147.560 మెట్రిక్ టన్నులు బియ్యం కేటాయింపు చేయడం జరిగిందని, నెలకు ప్రభుత్వానికి వ్యయము 51,27,87,760 రూపాయలు అవుతుందన్నారు. అన్ని చౌక ధరల దుకాణాలలో %ు= ఏశీసవ ాఝుఅ%లను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా లబ్ధిదారుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, దాని ద్వారా ప్రతి ఎఫ్.పి షాపు డీలర్ యొక్క పనితీరును పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు

# అనంతపురం ఓపెన్ ఎయిర్ జైల్ ప్రాంగణం లో యోగాంధ్ర కార్యక్రమం




అనంతపురం, జూన్ 1 (అనంత ప్రభ)
అనంతపురం ఓపెన్ ఎయిర్ జైల్ ప్రాంగణం రెడ్డిపల్లి లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.
– ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి ఇలియాజ్ భాషా , డి యం హెచ్ ఓ .డా .ఈబి దేవి , సూపరిండెంట్ జైల్స్ రహమాన్ , జైలర్ నాగరాజ్ , మధుసూదన్ రెడ్డి ,చీఫ్ హెడ్ వార్డ్ దివాకర్ , ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అనిల్ కుమార్ ,మరియు వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు.
– ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ , యోగాంధ్ర నోడల్ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతు ఓపెన్ ఎయిర్ జైల్ అధికారులు సిబ్బంది , ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని , సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితం లో యోగ ఒక భాగం చేయాలని ,ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అములు చేయుచున్నావని , ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు అందరూ యోగాను సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,జిల్లా లో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి .ఐ ఏ ఎస్ , ఓపెన్ ఎయిర్ జైల్ లో జరగడానికి సహకరించిన సూపరిండెంట్ రహమాన్ కు ధన్యవాదాలు తెలిపారు

# "వెన్నుపోటు దినం" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం



అనంతపురం, జూన్ 1 (అనంత ప్రభ)
రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైనందున నిరసనగా ఈ నెల 04 వ తేదీన నిర్వహించే వై.యస్.ఆర్.సి.పి నిరసన కార్యక్రమం "వెన్నుపోటు దినం" ర్యాలీ నేపథ్యంలో, స్థానిక రుద్రంపేట బైపాస్ లోని ఎ 7 ఫంక్షన్ హాలు నందు వై.యస్.ఆర్.సి.పి అనంతపురము జిల్లా అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే శ్రీ అనంత వెంకటరామిరెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన " వెన్నుపోటు దినం" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా వెన్నుపోటు దినం పోస్టరు ను ఆవిష్కరించారు. అనంతరం చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజల ఓటు లక్ష్యంగా అబద్ధపు హామీలను ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టి, ప్రభుత్వంలోకి వచ్చి సంవత్సర కాలం అయినా కూడా మేనిఫెస్టో లోని ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను వంచిస్తున్నారని, ప్రజా స్వామ్యానికి, ప్రజా నమ్మకానికి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుందని, గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారు పథకాలను క్యాలెండర్ పెట్టి మరీ చెప్పిన సమయానికి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారులకు లబ్ది చేకూరార్చారని, ప్రస్తుతం ప్రజా సంక్షేమం అగమ్యగోచరంగా తయారైందని, ఈ నేపథ్యంలో ప్రజల తరపున వై.యస్.ఆర్.సి.పి పోరాటానికి సిద్ధం కావాలని, ఈ నెల 4 వ తేదీన స్థానిక చెన్నకేశవ స్వామి గుడి నుండి కలెక్టరు కార్యాలయం వరకు నిర్వహించే భారీ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురము పార్లమెంట్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు శ్రీ బోరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి గారు, అనంతపురము నగర పాలక సంస్థ డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళ క్రికెట్ కు ఉజ్వల భవిష్యత్తు
## మచ్చా రామలింగారెడ్డి మాజీ మేనేజర్, అంధ్ర మహిళ క్రికెట్ ఆపరేషన్స్



అనంతపురం, జూన్ 1 (అనంత ప్రభ)
మహిళ క్రికెట్ కు రాష్ట్రంలో దేశంలో ఉజ్వల భవిష్యత్తు వుందని, మహిళ క్రికెటర్లు క్రమశిక్షణతో క్రికెట్ ఆడాలని అప్పుడే ఉన్నత స్థాయిలో రాణించగలరని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి అండర్ 15, అండర్ 19 సెలెక్షన్స్ ను అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహించింది మహిళ క్రికెట్ సెలెక్షన్స్ కు 72 మంది మహిళ క్రికెటర్లు హాజరుకగా సెలెక్షన్స్ ట్రాయల్స్ కు ముఖ్యఅతిథిగా మచ్చా రామలింగారెడ్డి మాజీ మేనేజర్ ఆంధ్ర మహిళ క్రికెట్ ఆపరేషన్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వి.భీమలింగరెడ్డి అనంతపురం జిల్లా క్రికెట్ కార్యదర్శి అధ్యక్షత వహించారు. మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మహిళా క్రికెట్ అభివృద్ధి చెందడం పట్ల తాను హర్షం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు క్రీడల్లో ముఖ్యంగా క్రికెట్లో రాజకీయాలకు తావు ఇవ్వద్దని తమ క్రీడా నైపుణ్యాలతోనే క్రికెట్ లో రాణించాలని యువ క్రికెటర్లకు సూచన చేశారు. గతంలో అనంతపురం జిల్లా మహిళ క్రికెట్ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందాని దేశంలో మొదటి మహిళా క్రికెట్ కార్యాలయం అనంతపురం నీలం సంజీవరెడ్డి స్టేడియంలో నిర్మించామని క్రికెట్ కి కేంద్ర బిందువుగా అనంతపురం ఉండేదాని అనేక మంది అంతర్జాతీయ, జాతీయ మహిళ క్రికెటర్లను ఆనంతకు తీసుకువచ్చి అనంతపురంలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించామని తెలిపారు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి వి.భీమలింగ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సెలెక్షన్స్ మ్యాచ్‌లకు సెలక్షన్ కమిటీ ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేస్తుందని తెలిపారు అండర్ 15, అండర్ 19 సెలక్షన్ కమిటీ సభ్యులుగా సీనియర్ ప్లేయర్స్ డి. అనిత, పి.రాధిక, ఎస్. అరుణ నిర్వహించారు వీరు క్రీడాకారుల నైపుణ్యాలను అంచనా వేసి, జట్టును ఖరారు చేయడానికి తదుపరి ఎంపిక మ్యాచ్‌లను నిర్వహించడానికి అభ్యర్థులను ఎంపిక చేశారు. సెలెక్షన్స్ ను ఏసీఏ సౌత్ జోన్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సాగర్ చౌదరి, సీనియర్ ఆటగాళ్ళు షాబుద్దీన్, కమలాకర్ నాయుడు, ప్రసాద్, విజయ్ రాజుకోచ్‌లు కె.నరేష్, ఫిట్నెస్ ట్రైనర్ బొమ్మన్న పర్యవేక్షించారు

AP 4PG 02 06 2025 MONDAY qxp_Layout 1 01-06-2025 10:24 PM Page 2



## రేషన్ షాపుల వద్దనే రేషన్ బియ్యం పంపిణీ



యాడికి, జూన్ 1(అనంత ప్రభ )

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ షాపులు వద్దనే రేషన్ బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశాల మేరకు తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గారి సహకారంతో యాడికి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు యాడికి నాలుగు ఐదు రేషన్ షాపుల్లో రేషన్ బియ్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్లు నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, మధు రాజు బొట్టు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## వివాహిత ఆత్మహత్య



యాడికి, జూన్ 1 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీకి చెందిన తిరుపతయ్య భార్య పామిశెట్టి ధనలక్ష్మి (40) ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన స్థానికులు వెళ్లి రక్షించే లోపే ప్రాణాలు విడిచింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలికి వెళ్లి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలు ధనలక్ష్మికి ఐదేళ్ల కుమారుడు, ఏడు సంవత్సరాల కూతురు ఉన్నారు.

## సూపర్ 6 హామీల వైఫల్యం పై ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా



ఆత్మకూరు, జూన్ 1 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల మండల సమితి ఆధ్వర్యంలో జూన్ 2 వ తేదీ అనగా రేపు (సోమవారం) ఉదయం 10,00 గంటలకు ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద అర్హులైన పేదలందరికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇవ్వాలి, ఇంటి నిర్మాణం కి 5 లక్షలు ఇవ్వాలి. అలాగే సూపర్ 6 హామీలు అమలు పరచాలని ధర్నా కార్యక్రమం జరుగుతుంది.. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి నీలపాల రామకృష్ణ సహాయ కార్యదర్శి బండారు శివ హాజరవుతారు..కావున పత్రికా, మీడియా ప్రతినిధులు తమ విలువైన సమయాన్ని కేటాయించి న్యూస్ కవర్ చేయవలసినదిగా మనవి.

## ఉరవకొండలో బియ్యం దుకాణం ప్రారంభం



ఉరవకొండ, జూన్ 1 (అనంత ప్రభ)

ఉరవకొండ లోని నెహ్రూ కాలనీలో రేషన్ దుకాణం ప్రారంభం అయింది. తెలుగుదేశం సీనియర్ నాయకుడు కేశవానంద ప్రారంభించారు. లబ్ధిదారులు దుకాణం వద్దకు చేరుకొని రేషన్ ను ప్రతినెలా 1వ తేదీనుంచి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయనున్నట్లు డీలర్లు తెలిపారు. మరోవైపు 65 ఏళ్ల దాటిన వృద్ధులు దివాంగులకు ఇంటి వద్దకు రేషన్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రామాంజనేయులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌలు రైతుల ధర్నాకు తరలిరండి

ఉరవకొండ, జూన్ 1 (అనంత ప్రభ)

కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన ధర్నాకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కౌలు రైతులందరూ తరలిరావాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి,బాల రంగయ్య,నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్, వెంకటేశులు పిలుపునిచ్చారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉరవకొండలో ధర్నా చేపట్టినట్టు తెలిపారు కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు మంజూరు చేయాలన్నారు. సిసిఆర్సి కార్డులు ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించాలన్నారు. కౌలు రైతులు సాగుచేసిన పంటలను వారి పేరు మీదనే ఈ క్రాఫ్ నమోదు చేసి ప్రభుత్వమందించే ఇన్సూరెన్స్,ఇన్ ఫుట్ సబ్సిడీ అందేలా చూడాలన్నారు.కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న,రామ్మూర్తి,నారాయణ స్వామి,రవి,మురళి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నందు






అనంతపురం, జూన్ 1 (అనంత ప్రభ)

ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డా ఈబి దేవి అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న వివిధ గ్రామీణ మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులకు మరియు సీనియర్ అసిస్టెంట్ లకు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు సమాచార హక్కు పరిరక్షణ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వన్నూరప్ప మరియు వర్కింగ్ ప్రసిడెంట్ ఇమామ్ , వైస్ ప్రసిడెంట్ కోటేగంటి నబి రసూల్ పాల్గొని అవగాహన కల్పించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అములు చేస-్తున్న క్రమంలో ప్రభుత్వ అధికారులు సమాచార హక్కు చట్టాన్ని అములు పరచి ప్రజలకు పారదర్శక మరియు సుపరిపాలన అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా యుగంధర్ , డా అనుపమ జేమ్స్ , డా నారాయణ స్వామి , కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు , డెమో త్యాగరాజ్ , గంగాధర్ , శ్రీనివాసులు , విజయ భాస్కర్ రెడ్డి ,సురేష్ ,పవన్ ,కమలాకర్ రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## వై.ఎస్.ఆర్.పార్టీ బి.సి.సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.బిళ్లే మంజునాథ్



అనంతపురం, జూన్ 1 (అనంత ప్రభ)

అనంతపురంమాజీ వై.ఎస్.ఆర్. యమ్.యల్.ఏ.అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బి.సి.సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా బిళ్లే మంజునాథ్ గారిని నియమించిన గౌరవ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ అన్న గారికి మరియు ఎంపీ మిథున్ రెడ్డి అన్న గారికి, సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషా అక్క గారికి, రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న గారికి రాష్ట్ర కురుబ యువత తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాము..

పార్టీ స్థాపించినప్పటీ నుంచి జిల్లా స్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి మరియు కురుబ యువత రాష్ట్ర అధ్యక్షుడుగా, జాతీయ బిసి సంక్షేమ సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నో ఉద్యమాలు, ధర్నాలు కార్యక్రమాలు చేసిన బిళ్లే మంజునాథ్ గారిని గుర్తించి బిసి సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా అవకాశం కల్పించిన బిళ్లే మంజునాథ్ అన్న గారికి మరియు పార్టీలో సహకరించిన పెద్దలకు రాష్ట్ర కురుబ యువత తరపున మరియు బిసి సంఘం తరపున హృదయ పూర్వక ధన్యవాదములు

## నేడు తహసిల్దార్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి




యాడికి, జూన్ 1 (అనంత ప్రభ )

నేడు భారత కమ్యూనిస్టు పార్టీ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రాముడుయాదవ్, యాడికి సిపిఐ మండల మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ తెలిపారు. యాడికి మండల కేంద్రంలోని జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వల్ల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై గ్రామ సచివాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దశల వారీగా ఉద్యమం చేశామని, కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాలు పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపి ఇంతవరకు ఇచ్చిన దరఖాస్తులను విచారణ చేయలేదన్నారు. వెంటనే ఇంటి స్థలాల దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనకై నేడు తహశీల్దార్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి మండల వ్యాప్తంగా కార్యకర్తలు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయిరెడ్డి, సిపిఐ నాయకులు గరిడి శివన్న, ఆంజనేయులు, వెంకటస్వామి, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం



యాడికి, జూన్ 1 (అనంత ప్రభ)

తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండల కేంద్రమ-ంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు సమన్వయ కర్త కదిరి శ్రీకాంత్ రెడ్డి మరియు యాడికి మండల కన్వీనర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ స-ునీల్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దకాలం పాటు జనసేన జెండా పట్టి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కష్టపడిన జన సైనికుల బాగోగులు వారి కుటుంబాలకి ఒక రక్షణ కల్పించే విధంగా జనసేనాని పవన్ కళ్యాణ్ గారు ఒక మంచి ఆలోచనతో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందని, క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న సభ్యులకి ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు, యాక్సిడెంట్ అయిన వారికి వైద్య నిమిత్తం 50 వేల రూపాయలు అందించే విధంగా ఈ యొక్క సభ్యత్వాన్ని రూపుదిద్దడంతో పాటు క్రియాశీలక సభ్యులు పార్టీలో భాగస్వాములుగా వారందరి పాత్ర ఉండేలా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉ ందని అన్నారు. యాడికి మండలంలో 150 పైగా సభ్యత్వాలను నమోదు చేయించామని, భవిష్యత్తులో పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేస్తూ ఎక్కువ మందిని ఇంకా క్రియాశీలక సభ్యులుగా పార్టీలోకి ఆహ్వానిస్తామని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి భావజాలం నచ్చి ఆయన నిజాయితీని సిద్ధాంతాన్ని నమ్మి పార్టీ కోసం కష్టపడిన వాళ్లని ఎప్పుడు కూడా పార్టీ గుండెల్లో పెట్టుకొని కాపాడుతుందని వారికి ఎల్లప్పుడూ అండగా ఉ ంటామన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిరణ్, యాడికి ఉపాధ్యక్షులు జాకీర్, శివకుమార్, ప్రధాన కార్యదర్శులు మదుఆచారి, గుండ్ల శివ, పప్పు వెంకటేష్, నరేష్, దస్తగిరి బాబు , క్రియాశీలక సభ్యులు, జన సైనికులు పాల్గొన్నారు

## అరవకూరు చెరువు తూములను మరమ్మతు చేసి పూడికను తొలగించండి



కూడేరు, జూన్ 1 (అనంత ప్రభ)

కూడేరు మండలంలోని అరవకూరు కమ్మూరు చెరువు నీటి ద్వారా దాదాపుగా 500 ఎకరాకులకు సాగు, తాగునీటి అవసరాలకు కల్పతరువుగా ఉన్నటువంటి చెరువు గేట్లను కూడికను తీసి ఆయా చెరువుల ఆయకట్టు రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతుల కోరారు.పి బి ఆర్ డ్యామ్ కుడి కాలువ నుండి ఆయా గ్రామాల చెరువులకు నీళ్లు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే కానీ ఇటీవల కాలువ నీటి ప్రవాహం ద్వారా చెరువుల గేట్లు , మట్టి తో పూడిపోవడం వల్ల అనుకున్న సామర్థ్యం మేర ఆ చెరువులకు నీరు చేరకపోవడంతో ఆయా చెరువు సాగు క్రింద ఉన్నటువంటి రైతులు పంటలు వేసుకోవడానికి ఇబ్బందిగా మారడంతో సంబంధిత ఇరిగేషన్ డీఈలు వెంటనే చెరువు గేట్లు పరిశీలించి ఆ ఏ గేట్లలో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని హంద్రీనీవా నుండి వచ్చే సింగంపల్లి కాలువ చెరువు శిథిలావస్థకు చేరుకోవడంతో ఆయా చెర-ువుల క్రితం సాగు చేస్తున్న రైతులు పంటలు వేసుకోవడానికి కష్టంగా మారడంతో అరవకూరు , చెరువు గేట్లను మరియు సింగంపల్లి చెరువు కాలువ పూడికను తీసి గేట్లను మరమ్మతు చేయవలసిందిగా ఆయాప్రాంత రైతులు కోరారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల ప్రధాన కార్యదర్శిగా "రాము"



కూడేరు, జూన్ 1 (అనంత ప్రభ)

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూడేరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగ ప్రధాన కార్యదర్శి ముద్దలాపురం లక్ష్మీదేవమ్మ కాలనీకి చెందిన 'రాము ' ను నియమించారు. నాపై నమ్మకంతో నాకు అవకాశం కల్పించినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి పెద్దలు వై విశ్వేశ్వర్ రెడ్డి కి అదేవిధంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి కి మరియు ఉరవకొండ నియోజకవర్గం వైసిపి పార్టీ యువనేత రాష్ట్ర జోనల్ ప్రెసిడెంట్ వై.ప్రణయ్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి రాము అన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



కూడేరు, జూన్1 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండల కేంద్రంలో ని వైసీపీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి ఆదివారం రోజున వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా, ఎన్నికల హామీలను అమలు చేయలేదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి విమర్శించారు. ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన సూపర్-6 హామీలు అమలు కాకపోవడంతో ప్రజలకు మరోసారి గుర్తు చేస్తూ జూన్ 4న వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ క్యాంపు కార్యాలయంలో వెన్నుపోటు దినం పోస్టర్లను కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. జూన్ 4 వ తేదీన నిర్వహించే "వెన్నుపోటు దినాన్ని " విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు.




## ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం గుమ్మేపల్లి గ్రామంలో రేషన్ పంపిణీ కార్యక్రమం



శింగనమల, జూన్ 1 (అనంత ప్రభ)

ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయమని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ తెలియజేశారుఈ సందర్భంగావారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణశ్రీ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశానుసారం రేషన్ పంపిణీ కార్యక్రమం గుమ్మేపల్లి గ్రామంలో డీలర్ దేగల సరోజ రేషన్ షాపులో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు.ఉదయం 8-12, సాయంత్రం 4-8 గంటల వరకు రేషన్ షాపులు పని చేస్తాయని చెప్పారు. ఈ 15 రోజుల్లో అవకాశం ఉన్న సమయాల్లో రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రజలకు కూటమి ప్రభుత్వం విసులపాటు కల్పిస్తుందని తెలిపారు. అలాగే 65 యేళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అలాగే లబ్దిదారులు.. ఎక్కడ రేషన్ కార్డు ఉంటే అక్కడికే వెళ్లి నిత్యవసర వస-్తువులను తీసుకోనవసరం లేదు. సమీపంలోని రేషన్ షాపుల్లో సైతం వాటిని తీసుకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి రేషన్ పేరుతో కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో రేషన్ షాపుల ద్వారానే నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించిందన్నారు. అంతేకాకుండా.. ప్రజలు సైతం ఇదే విధానాన్ని అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని కోరారని, దీంతో కూటమి ప్రభుత్వం ఈ విధానం వైపు మొగ్గు చూపిందన్నారు. ఈ విధానాన్ని జూన్ 1వ తేదీ నుంచి చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇక ఈ రేషన్ వద్దనుకునే లబ్ధిదారులకు నగదు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిన విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా 29,760 రేషన్ డిపోల ద్వారా ఈ పంపిణీ జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలియజేశారు లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయడం జరిగింది అలాగే 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంటి దగ్గరికి వెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డీలర్ దేగల సరోజ దేగల శ్రీనివాసులు లక్ష్మిరెడ్డి కురువ శేఖర్ బెస్త రంగనాయకులు కురువ ప్రకాష్ శ్రీరాములు గుండె వెంకటేష్ దేగల ఓబులేష్ పెద్ద దస్తగిరి బెస్త అంకన్న దేగల మధు దేగల హరీష్ కిరణ్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారుఅధికారులు పాల్గొన్నారు.

AP 4PG 02 06 2025 MONDAY qxp_Layout 1 01-06-2025 10:24 PM Page 3



# వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

- కడపలో మహానాడులో ప్రజా సంక్షేమంపై ఊసే ఎత్తని తెదేపా
- వైసిపి ని విమర్శించడానికి కడపలో మహనాడు నిర్వహించారా...!
- మహానాడు అంటే వైయస్సార్ విగ్రహానికి తెదేపా జెండాలు తోరణాలు కట్టడమా..!
- నాడు పారదర్శక పాలన కోసమే లీడర్లను కట్టడి చేసిన వైయస్ జగన్
- శాంతిభద్రతల పరిరక్షణ కోసమే నాడు పారదర్శకంగా వ్యవహరించిన వైసిపి
- నేడు రెడ్ బుక్ పాలనతో చైర్మన్ , ఎంపీపీ,చాంబర్లలో జగన్ ఫోటో ఉండకూడదా..!
- ఓటమి బాధలో టిడిపి వాళ్లు రెచ్చగొట్టే ప్రయత్న ప్రతిఘటించొద్దు
- బెల్ట్‌షాపులు, బ్రాంది షాపులన్నీ ఎమ్మెల్యేలవే
- ఇంకేముంది బాటిల్ పై 10 రూ లు అక్రమార్జన
- తిరగబడితే అందరూ చిత్రగుప్తులే యమధర్మరాజు కూడా పక్కనే ఉంటాడు జాగ్రత్త



ఆత్మకూరు, జూన్ 1 (అనంత ప్రభ)

కడప జిల్లాలో ఇటీవల జరిగిన మహానాడులో మంత్రి లోకేష్ ప్రసంగం హాస్యాస్పదంగా ఉందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టే 'వెన్నుపోటు' దినంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం జిల్లా లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసగించారన్న బాధ, ప్రజల్లో వ్యక్తమవుతోందని ప్రజల యొక్క ప్రతిఘటనకు ప్రతిస్పందనతో వైయస్ జగన్ ఆదేశాల మేరకు జూన్ 4న వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాప్తాడులో నియోజకవర్గ వ్యాప్తంగా బాధితులు, ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని అమ్మ ఒడి ,ఆసరా, రైతు భరోసా, చేయూత, నేతన్ననేస్తం తదితర పథకాలతో లబ్ది పొందిన వారు రాప్తాడు నియోజకవర్గంలో వేలాదిమంది ఉన్నారని వారికి నేడు ఎలాంటి దిక్కూ ఆసరా లేకుండా పోయిందిని జగనన్న ఉన్న సమయంలో ప్రతినెలా ఏదో ఒక పథకం ద్వారా నేరుగా లబ్ధిదారుల అకౌంట్ల కే నగదు బదిలీ అయ్యేదని నేడు కుటుంబం ప్రజా వ్యవస్థను ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతుల యొక్క వ్యవసాయం దుర్భర స్థితిలోకి వెళ్లిందని దాంతో రైతులకు వ్యవసాయం భారంగా మారిందని ఆయన అన్నారు. నాడు వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఉన్నత చదువులు ఉచితంగా చదివించారు. మహిళ ఆసరాగా మహిళా సాధికారత దిశగా అడుగులు వేశారని అలాంటి జగనన్నను చేజేతులా పోగొట్టుకుని నేడు ప్రజలంతా బాధపడుతున్నట్లు ప్రజలే స్వయంగా చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈరోజు వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ అయిన చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలు పథకాల కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని అయినా ప్రభుత్వానికి ప్రజా సంక్షేమంపై ప్రజా వ్యవస్థపై చిత్తశుద్ధి లేకుండా పోయిందని ప్రజలను గాలికి వదిలే పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. మొన్న కడుప లో జరిగినటువంటి మహానాడు ప్రసంగం చూస్తా ఉంటే వైసిపి విమర్శించడానికే పెట్టుకున్నట్లుగా మహానాడు ప్రసంగం సాగిందని ఆయన అన్నారు. నేడు టిడిపి పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షమించిపోయాయని

గతేడాది కాలంలో రాష్ట్రంలో 390 మంది వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలను హత్య చేశారు. మరో 376 మందిపై హత్యాయత్నాలు చేశారు. అరాచకంగా బీహార్‌ను తలదన్నేలా పరిపాలన సాగుతోందంటూ డిల్లీలో కూడా గళం ఇప్పే పరిస్థితి దాపురించింది. వైఎస్సార్‌సిపి కార్యకర్తలపై 2466 అక్రమ కేసులు బనాయించారు. అలాగే 500 మందిని జైల్లో పెట్టారు. 440 మంది సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. వీరిలో 79 మందిని జైళ్లకు పంపడం ఇవన్నీ ప్రజలంతా పూర్తిగా గమనిస్తున్నారని ఆయన అన్నారు. నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు పారదర్శక పాలన అందించడానికే కార్యకర్తలను నాయకులను కట్టేశారని శాంతిభద్రతల కాపాడే విషయంలో పారదర్శకత పాటించాలంటూ ఐపీఎస్‌లకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారుని మేమంతా ఆయన అడుగుజాడల్లోనే వెళ్లామని ఎన్నికలు జరిగే వరకే రాజకీయాలు అని అవి ముగిసిన తర్వాత అందరూ ఒకటేని భావించామన్నారు. ఓటమి బాధలో టిడిపి వాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా ఎవరు ప్రతిస్పందించొద్దని ఆయన అన్నారు. నేడు టిడిపి రెడ్ బుక్కు పాలనతో చైర్మన్ ఎంపీపీ చాంబర్లలో వైయస్ జగన్ చిత్రపటాన్ని ఉంచకూడదని శాసిస్తా ఉన్నారని ప్రజలు తిరగబడితే అందరూ చిత్రగుప్తులేనని యమధర్మరాజు ఎప్పుడు వెంటే ఉంటాడని జాగ్రత్తగా వ్యవహరించాలని గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయని ఏది కూడా సుదీర్ఘంగా ఉండే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకున్న ప్రజా వ్యవస్థను గాలికి వదిలారు కాబట్టే ఈరోజు ఎమ్మెల్యే లు గడప గడపకు తిరిగే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే అన్నారు.మీరు చేసిన ఫైబర్‌నెట్, లిక్కర్ నేరాలు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం, అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కాం, ఐటీ అసైన్డ్‌మెండ్, స్యాండ్ మైనింగ్ స్కాంల గురించి ప్రజలు మరిచిపోవాల, సంబంధిత విచారణ ఏజెన్సీలు మరిచిపోవాలని మా ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసే కార్యక్రమం చేస్తున్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

టిడిపి కార్యకర్తలకు కూడా బెల్ట్‌షాపులు మినహా ఇచ్చిందేమీ లేదు. ఎమ్మెల్యే బ్రాంది షాపుల్లో సీసాకు పది రూపాయలు, చికెన్‌సెంటర్లలో కేజీ చికెన్‌కు పది రూపాయల కమిషన్ పెట్టుకున్నారు. ఇసుక అడ్డుగోలు దోపిడి. ప్రజల జేబులకు చిల్లులు పెట్టి మీ జేబులు నింపుకుంటున్నారంటే ఇంతకంటే వెన్నుపోటు ఏముంటుందిని ప్రజల్లో ఇదే తీవ్రస్థాయిలో బహిరంగంగా చర్చించుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు.రెడ్‌బుక్ పాలన అనేది మా పార్టీ నాయకులు, కార్యకర్తలకు పరిమితం చేయలేదు.నేడు జగనన్నమీద తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారని ఇదంతా కూడా ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని ప్రజలంతా తిరుగుబడే సమయం ఎంతోదూరం లేదు. ఈసారి మీ కార్యకర్తలు కూడా మీకు పనిచేసే పరిస్థితి ఉండవని మాజీ ఎమ్మెల్యే అన్నారు

# జూనియర్ కళాశాలగా నసనకోట 'ఎంజేపీ' - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హామీ

రాప్తాడు, జూన్ 1 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. నసనకోటలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత ఆదివారం సందర్శించారు. తరగతి గదులను, విశ్రాంతి గదులను, కంప్యూటర్ ల్యాబ్స్, వంటగది, బాత్రూమ్ లను, మరుగుదొడ్లను పరిశీలించారు. పది ఎకరాల సువిశాల ప్రాంగణంలో మౌలిక వసతులతో కూడిన ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నిర్మించడంపై మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో రామగిరి మండలం నసనకోటలోని ఎంజేపీ బాలికల పాఠశాలను పది ఎకరాల్లో నిర్మించారన్నారు. ఈ స్కూల్ నిర్మాణానికి దివంగత టీడీపీ నాయకుడు, మాజీ మంత్రివర్యులు కీ శే పరిటాల రవీంద్ర పేరున ఆయన సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత పది ఎకరాలు భూమి అందజేయడంపై మంత్రి సవిత సునీతను అభినందించి హర్షం





వ్యక్తంచేశారు.

## జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను నిర్మించారని మంత్రి సవిత తెలిపారు. ఇంటర్ విద్యకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కూడా ఉండడంతో, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులంతా ఇంటర్ విద్య కూడా ఇక్కడే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## బీసీల ద్రోహి జగన్... బీసీల పక్షపాతి చంద్రబాబు

రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలలన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పాటయ్యాయన్నారు. 2014-19 మధ్య అప్పటి తమ ప్రభుత్వం కొత్త గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడంతో, వాటికి శాశ్వత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన జగన్... అప్పటికే 70 %-% 80 శాతం మేర పూర్తయిన శ్రీకాకుళం, మడకశిర, పులివెందుల... ఇలా పలు చోట్ల ఎంజేపీ స్కూళ్ల భవన నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి రాగానే, సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు. బీసీల ద్రోహి జగన్ అయితే, బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు అని మంత్రి సవిత తెలిపారు.

## ఎమ్మెల్యే సునీతపై మంత్రి సవిత ప్రశంసలు

సత్యసాయి జిల్లా (అనంత ప్రభ ).రాప్తాడులో బీసీ బిడ్డల విద్య కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతను మంత్రి సవిత ప్రశంసించారు. తన భర్త, దివంగత నేత కీ శే పరిటాల రవీంద్ర గారి పేరు మీద ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి పది ఎకరాలు భూమి అందజేశారన్నారు. కేవలం స్థలం మాత్రమే ఇవ్వడం కాకుండా, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సొంత నిధులతో తరగతి గదుల్లో ఏసీలు, ఫ్యాన్లు, ఫ్రిజ్ లు, స్టవ్ లు, వంట పాత్రలు లాంటి నిత్యావసరాలు సైతం ఏర్పాటు చేశారని మంత్రి సవిత కొనియాడారు. అంతకుముందు ఎంజేపీ స్కూల్ ను పరిశీలించడానికి వచ్చిన మంత్రి సవితకు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు విద్యార్థినులు, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లుమడీ సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ సుంకన్న మృతి



శింగనమల, జూన్ 1 (అనంత ప్రభ)

శింగనమలమండలము కల్లుమడి గ్రామములో సీనియర్ మండలనాయకులు కామ్రేడ్ సుంకన్న అనారోగ్యముతో మృతిచెందడముజరిగింది అయనమృతదేహనికి సీపీఐ అద్వర్యములో నివాళులు అర్పించడము జరిగింది. ఈకార్యక్రమములో శింగనమలసీపీఐ మండలకార్యదర్శి, మధుయాదవ్, సీపీఐమండల సహాయకార్యదర్శి, చేనేతమధు, రైతుసంఘము మండల కార్యదర్శి కె.చంద్రశేఖర్, రామసుబ్బారెడ్డి, సురేష్,నల్లప్ప,మరియు సీపీఐ నాయకులుపాల్గోనడమైనది.

# రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులుకు పోలీసులు కౌన్సిలింగ్...

పుట్టపర్తి , జూన్ 1 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు..

ఈరోజు జిల్లావ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ లలో నీ పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లు, పాత కేసులో ఉన్న నిందితులకు పోలీసు అధికారులు

కౌన్సిలింగ్ నిర్వహించారు. మీ ప్రవర్తనపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని ఏలాంటి గొడవలకు వెళ్లిన సమస్యలు సృష్టించిన ప్రేరేపించినా కారణమైనా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో నడుచుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు

# విద్యాశాఖ అధికారుల నిరంకుశ వైఖరిని ఖండించిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్

యాడికి, జూన్ 1(అనంత ప్రభ)

పి ఎస్ హెచ్ ఎం ఖాళీల భర్తీకి కచ్చితంగా బదిలీ కాకపోయినా బదిలీకి అప్లై చేసుకోకపోయినా క్యాడర్ జూనియర్స్ ను నిర్బంధంగా బదిలీ అప్లికేషన్ పెట్టుకోమని బదిలీల జీవో కి విరుద్ధంగా దుర్మార్గంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారుల నిరంకుశ వైఖరిని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయ సంఘాలు న్యాయమైన డిమాండ్ గురించి అడిగినప్పుడు ఇది చట్టంలో లేదని, ప్రతిదానికి తిరస్కరించే డైరెక్టర్ ఇప్పుడు పిఎస్ హెచ్ఎం గురించి బదిలీల నిబంధనలకు విరుద్ధంగా కంపల్సరీ బదిలీ కాని వారిని బలవంతంగా పి ఎస్ హెచ్ఎం కి అప్లికేషన్ పెట్టుకోమని ఓరల్ ఉత్తర్వులు ఇవ్వడం అయినది. వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పి ఎస్ హెచ్ఎం పోస్టుల భర్తీలో ఎవరు సీనియర్, ఎవరు జూనియర్ అనే అంశాలు కూడా నిర్ధారణ కాకుండా విద్యాశాఖ అధికారులు గంటకో నిర్ణయం, నిమిషానికి ఒక గందరగోళం సృష్టిస్తూ ఏ విషయంలోనూ క్లారిటీ లేకుండా, సంఘాలు



ఒకటి కోరితే వారు మరొకటి చేస్తున్నారు. దీని ఫలితంగా ఉపాధ్యాయులు తీవ్ర అలజడి, అశాంతి, మానసిక శోభకు గురవుతున్నారు. ఈ విషయంలో విద్యాశాఖ మంత్రి గారు జోక్యం చేసుకొని పిఎస్ హెచ్ఎం పోస్టులకు ఎస్ ఏ నుండి విల్లింగ్ ఉన్న వాళ్లను మాత్రమే బదిలీ చేయాలని ఏ ఒక్కరిని కూడా నిర్బంధ బదిలీకి గురి చేయరాదని ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి జయప్రసాదరావు, నబి రసూల్, సంఘ సభ్యులు జి విశ్వనాథ్, వారిస్, బండి రామాంజనేయులు, చంద్రశేఖర్, జయరాం, రవి, రాజారెడ్డి తదితరులు కోరారు

# పారదర్శకంగా సరుకుల పంపిణీ... జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



పుట్టపర్తి , జూన్ 1 (అనంత ప్రభ)

జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవ లకు తావివ్వకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. ఆదివారం ఉదయం పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి గ్రామంలో అర్హులై రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు డీలర్ షాపు నుంచి సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నేటి నుంచి అమలు అవుతున్న ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు రేషన్ పంపిణీ కొరకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లు కూడా పారదర్శకంగా కార్డుదారులకు సేవలు అందించాలని సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయాలని అలాగే పోస్టర్లు, ధరలు ,స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తప్పనిసరిగా ప్రతి దుకాణదారుడు విధిగా తమకు కేటాయించిన ఈ పోస్టు బరువు యంత్రం పనితీరును పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ పిఎఫ్ షాపు డీలర్లను సూచించారు. ముఖ్యంగా 65 ఏళ్లు పైబడిన వారికి దివ్యాంగులకు, ఇంటివద్దే రేషన్ అందించాలని ఆదేశించారు. ప్రతి నెల ఒకటి నుంచి 15 వరకు ఆదివారాల్లో కూడా సరుకులు పంపిణీ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

AP 4PG 02 06 2025 MONDAY qxp_Layout 1 01-06-2025 10:24 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.



# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర–ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు–రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ–ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస–్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే–సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ–ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా–త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ–ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి–ప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com